# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 4, నవంబర్ 2025






## నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ

* మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, నవంబర్ 03, ప్రభాతవార్త

నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వెంకటేశ్వర కాటన్ మిల్‌లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, సిసిఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సిసిఐకు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ మిగతా 2లో..



## కన్నుల పండువగా దీపోత్సవం

– కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త 2లో..

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి




★ ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

ఉట్నూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం పెగడపల్లి గ్రామానికి మిగతా 2లో..

## మత్స్యకారుల సంక్షేమం దిశగా చేప పిల్లల పంపిణీ




* రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



లక్షెట్టిపేట, నవంబర్ 03, ప్రభాతవార్త

రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇందు కొరకు 122.22 కోట్ల రూపాయలను కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, ఎలాంటి అభియోగాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. టి మత్స్య యాప్‌లో ప్రతి రోజు వివరాలను నవీకరించాలని, ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 7 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో చేప పిల్లల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలలో చేపల రిటైల్ మార్కెట్ కు అనువైన స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసే విధంగా మత్స్యకారులను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి మిగతా 2లో..

## ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణపై శ్రద్ధ వహించాలి

❖ ఉద్యోగులు హాజరు శాతం మెరుగుపరుచుకోవాలి

❖ శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

నస్పూర్, నవంబర్ 03, ప్రభాతవవార్త

ఉద్యోగులు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణ పై శ్రద్ధ వహించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆర్.కె 5 గని అధికారులతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ఉద్యోగుల గైర్హాజరు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఆర్.కె 5 గని నవంబర్ నెల నిర్దేశిత 23,000 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని, ఉద్యోగులు తమ హాజరు శాతం మెరుగుపరుచుకోవాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని పేర్కొన్నారు. గనిలో ప్రస్తుతం ఏ ఏ డిస్టిక్‌లలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు, పని స్థలాల్లో రక్షణ ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, గనిలో సపోర్టింగ్ సిస్టం ఏ విధంగా మిగతా 2లో..



# మత్స్యకారుల సంక్షేమం దిశగా చేప పిల్లల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35-40 మిల్లీమీటర్ల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80-100 మిల్లీమీటర్ల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా దీపోత్సవం

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాం గ్రామంలో కొలువైన శ్రీ శివ మల్లన్నస్వామి వారి దేవాలయం నందు సోమవారం కన్నుల పండువగా దీపోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా ఉదయం శ్రీ స్వామివారికి ప్రత్యేకముగా బిల్వార్చన ఉదయం దాతలు సహకారంతో భక్తులకు సిరా ప్రసాద వితరణ సాయంత్రం దీపోత్స వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆకాశదీపం వెలిగించారు. ఈ కార్యక్రమం ఉదయం నుండి రాత్రి వరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించినారు.

## నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి)

బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్‌కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

చెందిన అరికెలా శంకర్ తనకు ట్రాక్టర్ లోన్ మంజూరు కొరకు, సిరికొండ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన అశోక్ తనకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగం ఇప్పించాలని, లింగాపూర్ మండలం రాగపూర్ గ్రామానికి చెందిన టెకం భీము తమ గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సోయాబీన్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నేరడిగొండ, నవంబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం సోయాబీన్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం రైతుల వసతుల కోసం జగదంబ జిన్నింగ్ పరిసరాలను, మిల్లును పరిశీలించి రైతుల సౌకర్యం కోసం దానికి అందుబాటులోనికి తీసుకురావడంతో రేపటి నుంచి రైతులు పండించిన పంటల కొనుగోలు మొదలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

### ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు
## రక్షణపై శ్రద్ధ వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులందరికీ ప్రతిరోజు సేఫ్ ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉండాలని, ప్రతి పనిలో రక్షణ ప్రథమమని, ఉద్యోగులందరికి రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగి ఉండేలా చూడాలని, గనిలో పనిముట్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, గనిలో బొగ్గు నాణ్యత పెంచడానికి కావాల్సిన అంశాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధిస్తూ ప్రమాద రహిత సింగరేణిగా ముందుకు వెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్.కె 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఐఈడి అధికారి సాయి కిరణ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ కళాశాలలు బంద్

సారంగాపూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:

పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్‌లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఆరోపించారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని ప్రైవేటు కళాశాలలు బంద్ పాటించారు. పలు మార్లు ప్రభుత్వానికి మెమోరండం అందజేశామని ఇప్పటి వరకు ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయలేదని, ప్రభుత్వం స్పందించేంతవరకు కళాశాలలు తెరవమని తెలిపారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**- ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా**

ఆదిలాబాద్, నవంబర్ 03, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను సమీక్షి ంచి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షి ంచి, విద్యార్థులకు కలిపిస్తున్న వసతులను పరిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదారులకు యాప్ ద్వారా మార్కెట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చెక్కులను అందిస్తున్న బిజెపి నాయకులు

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

బెజ్జూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:

బెజ్జూర్ మండలంలో సోమవారం బిజెపి నాయకులు సీఎం సహాయ నిధి చెక్కులను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కులను అందించినట్లు వారు తెలిపారు. 8 మందికి కలిపి 1,76,500 రూపాయల చెక్కులను అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాడి దిగంబర్, మేస్త్రం రాజారాం, మోహన్, సంజీవ్, పొన్న ప్రవీణ్, బెనికి శ్యాంసుందర్, సామల తిరుపతి పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు నిరక్షరాస్యులు విద్యావంతులుగా మారాలి

లింగాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలో జై జగదంబ మండల మహిళా సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘ అధ్యక్ష కార్యదర్శులకు, వివోఏలకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు, మండల సమైక్య అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సూర్యకాంత్ మాట్లాడుతు అక్షరాస్యత, ప్రాథమిక విద్య, ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైనవి నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ విద్య ద్వారా సుఖంగా కొనసాగింవచ్చన్నారు. వివిధ కారణాలవల్ల 15 సంవత్సరాలు ఆపై బడి చదువుకోని వయోజనులందరు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకోవాలని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద కార్యకర్తలు భాగస్వాములు అయి పాఠశాలను ఒక యూనిట్ గా తీసుకొని హైబ్రిడ్ పద్ధతిలో ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్ర భాష సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఉల్లాస్ బోధనభ్యాసన సామాగ్రిని రూపొందించారని ప్రతి ఒక్కరు చదువు నేర్చుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తద్వారా పై చదువులు కొనసాగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్లు భారతి. కవిత గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సుశీల, కాన్నిబాయి, అనురాధ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కైలాస్, ప్రదీప్, మీనా, సువర్ణ, వివోఏలు బాలు, బాబూలాల్ ,సోను కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సూర్యకాంత్

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**❊ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్**

**ఆసిఫాబాద్,నవంబర్ 3,ప్రభాతవార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావుతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిర్పూర్ టి మండల కేంద్రంలోని అహ్మద్‌నగర్ వాసులు తమ కాలనీకి 3 నెలలుగా త్రాగునీరు రావడం లేదని, నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అదేవిధంగా కెరమెరి మండలం తుమ్ముగూడ గ్రామానికి చెందిన చౌహాన్ అశ్విని తన భర్త మరణించినందున తనకు ఉపాధి కల్పించాలని, తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామానికి చెందిన దుర్గం శంకర్ తాను సాగు చేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని, వాంకిడి మండల కేంద్రానికి చెందిన దుర్గం శ్యామ్ రావు మండలంలోని సమస్యలు పరిష్కరించాలని, రెబ్బెన మండలం గోలేటికి చెందిన అజ్మీరా రేణుక తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, రెబ్బెన మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన అజ్మీర అమృతభాయి తనకు వ్యవసాయ రుణం పునరుద్ధరించాలని, కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన నేర్పల్లి పోషం తాను సాగు చేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని, జిల్లా పివిటిజి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రధాన మంత్రి జన్ మన్ పథకం క్రింద జిల్లాలోని పివిటిజిలకు ఇండ్లు మంజూరు చేయాలని, వాంకిడి మండలం పిప్పర్ గొంది గ్రామానికి చెందిన రాథోడ్ గులాబ్ తాను మాజీ నక్సలైట్ అని లొంగిపోయానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ పలువురు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



దరఖాస్తు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

## ఇసుక దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు

**సిరికొండ, నవంబర్3, ప్రభాతవార్త:**

తహసిల్దార్ కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కొరకు ఉసుక తరలించడానికి ఇచ్చిన అనుమతులను దుర్వినియోగం చేసినా ఎక్కడైనా అనధికారికంగా ఉపయోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎంపీడీవో లేదా హౌసింగ్ ఏఈ అనుమతులు తీసుకొని వచ్చినట్టయితే వారి అవసరం మేరకు ఇసుక పర్మిషన్ ఇవ్వబడుతుందని తెలిపారు. వాహనము నెంబరు మరియు నిర్దిష్ట మైన తేదీని వ్రాసి అనుమతులు ఇవ్వబడునని తెలిపారు. లబ్ధిదారులు ఎవరైనా దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ లబ్ధిదారులు వాహనము వెంట సంబంధిత పత్రము వింటర్ తీసుకురావాలని తెలిపారు

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో నిరక్ష్యం

**ఆసిఫాబాద్,నవంబర్ 3, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుందని పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మోడల్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులచే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత బీఆర్ఎస్ పద్ధతినే అవలంభిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులతో పాటు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించని పక్షంలో పీడీఎస్యూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి నితిన్, జిల్లా కమిటీ సభ్యులు తరుణ్, సమీర్, లక్ష్మణ్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పిడిఎస్‌యూ నాయకులు

## పూర్తయిన మద్యం దుకాణాల లక్కీడ్రా లు

**ఆసిఫాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త:**

జిల్లాలో 32 మద్యం దుకాణాలకు గతంలో ఎక్సైజ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయగా 7 దుకాణాలకు నిర్దేశించిన దరఖాస్తుల కంటే తక్కువగా రావడంతో ఆ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ జ్యోతి కిరణ్ రీ నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిలో భాగంగా శనివారం వరకు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో దరఖాస్తుదారుల ఎదుట లక్కీ డ్రా నిర్వహించారు. 7 దుకాణాలకు 90 మంది దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఏడుగురు అదృష్టవంతులను ఎంపిక చేశారు. లక్కీ డ్రా లో భాగంగా రెబ్బెన షాప్ నెంబర్ 9 ని పాలె మహేష్ దక్కించుకోగా, గోలేటి షాప్ నెంబర్ 10ని శివమణికి, కాగజ్ నగర్ సర్ సిల్క్ ఏరియా షాపు 14 విజేతగా ఇంద్రనాథ్, కౌటాల మండలం రవీంద్ర నగర్ షాపు 13 రామగొని శ్రీనివాస్ గౌడ్, జైనూర్ 1 షాపు జాదవ్ శ్రీనాథ్, జైనూర్ 2 షాపు సుర్పం యశ్వంత్ రావు, సిర్పూర్ యు దుకాణాన్ని లక్కీ డ్రా లో మాత్రం నాగోరావు దక్కించుకున్నారు.



లక్కీడ్రా తీస్తున్న ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

## సింగరేణి మాజీ ఉద్యోగులు మెడికల్ హెల్త్ కార్డులు రెన్యువల్ చేసుకోండి

**మందమర్రి, నవంబర్ 03, ప్రభాతవార్త**




ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈ సంవత్సరం కూడా ఈ నవంబర్ మాసంలో ప్రతి మాజీ ఉద్యోగి పెన్షన్, సిపిఆర్ఎంఎస్ ఎన్ఈ మెడికల్ కార్డు (హెల్త్ కార్డు) రెన్యూవల్ కోసం మీసేవ నందు లైఫ్ సర్టిఫికేట్‌కి దరఖాస్తు చేసుకొనవలెను. లేనిచో పెన్షన్ డబ్బులు ఆగిపోతాయి, మెడికల్ కార్డు వాలిడిటి అయిపోతుంది కావున ఉద్యోగులందరు మీకు తెలిసిన మాజీ ఉద్యోగులకు ఈ విషయం తెలియజేసి వారికి వర్తించే ప్రయోజనాలను ఆగిపోకుండా ఉండటానికి సహాయ పడగలరని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ తెలిపారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి

**- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

**ఉట్నూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని రెండు వందల పడకల అసుపత్రిగా అభివృద్ధి చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల నాయకులతో కలిసి అసుపత్రిని సందర్శించారు. అక్కడి ఉన్న వసతులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జ ఆశన్న మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి ఉట్నూర్‌ని రెండు వందల పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. డాక్టర్లు ఇతర సిబ్బందులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. ఆయన వెంట టిపిఎజిఎస్ ఉట్నూర్ మండల కార్యదర్శి మడవి నాగోరావు, సిఐటియూ ఉట్నూర్ మండల నాయకులు ఆత్రం సుందర్, అనంతరావు తదితరులు ఉన్నారు.



## కదిలిలో సామూహిక సత్యనారాయణ వ్రత పూజలు

**దిలావర్పూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:**

కార్తీక మాస సోమవారంను పురస్కరించుకొని మండలం కదిలి అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీ మాతా అన్నపూర్ణ పాప హరీశ్వర ఆలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రత పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్ర ఉత్సరణల మధ్య పుణ్య జంటలు పాల్గొని ఈ వ్రతమును ఆచరించారు. అనంతరం ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా ఈ మాసంలో వ్రత పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**- బహుజన టీచర్స్ ఫెడరేషన్**

**బజార్‌హత్నూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్‌సిని ప్రకటించి, అమలు చేయాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఐదు డిఏలను విడుదల చెయ్యాలని, ఎస్సీ, ఎస్టి ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్‌లలో అడ్వాస్కీ ద్వారా నష్టం జరుగుతుందని, అడక్వాసినీ రద్దు చేసి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడుగు మహేందర్, ఉపాధ్యాయులు సంఘమిత్ర, అజ్మత్, అమోల్, జీవన్, శ్రీ లక్ష్మీ ,
సంతోష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





ప్రశంసా పత్రం, మెమెంటో అందజేస్తున్న స్టేట్‌ప్రాజెక్టు డైరెక్టర్

## ఉత్తమ పియం సావర్‌కెడ పాఠశాల ఎంపిక

కెరమెరి, నవంబర్ 3, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం మల్టీ జోన్ వన్‌లో ఉత్తమ పీయం శ్రీ ప్రాథమిక పాఠశాలగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం సావరకేడ ప్రాథమిక పాఠశాల సోమవారం ఎంపికైంది. గత విద్యా సంవత్సరంలో పిఎం శ్రీకి సంబంధించినటువంటి అన్ని అంశాలలో విద్యార్థులు అందరినీ భాగస్వాములను చేసి డిజిటల్ విద్య, బోధనాభ్యసన సామాగ్రి ఉపయోగించి గుణాత్మక విద్య అందించడం, క్షేత్ర పర్యటనలకు విద్యార్థులను తీసుకెళ్లడం, అన్ని గుణాత్మక అంశాలను పాఠశాలలో కొనసాగించినందుకు ఈ పాఠశాలను ఎంపిక చేశారు. వీరికి స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధా, జాయింట్ డైరెక్టర్ రాజీవ్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగయ్య, జిల్లా కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్ ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు.



వాటర్ ఫిల్టర్‌ను బహూకరిస్తున్న దాతలు

## పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెగూడ నందు ప్రధానోపాధ్యాయుడు కొమ్ము లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కుడుదల రాజన్ బాబు, స్వరూప కుమార్తె కీర్తిశేషులు కుడుదల నిహారిక జయంతినీ పురస్కరించుకుని రూ. 26,000 వేల విలువ గల వాటర్ ఫిల్టర్‌ను సోమవారం డొనేటెడ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కుడుదల రాజన్ బాబు, స్వరూపలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్గాం ఎస్ఐ కళ్యాణ్ హాజరయ్యారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యార్థం వాటర్ ఫిల్టర్ అందజేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడ హై స్కూల్ హెచ్‌ఎం పర్ష చంద్రశేఖర్, ఆరెగూడ పాఠశాల ఉపాధ్యాయులు టి. విజయలక్ష్మి, జిత్తు నాయక్, రవి, గ్రామ పెద్దలు గిరి ప్రసాద్, మెంతుల సత్తయ్య, అమనగంటి సాంబయ్య, సత్తయ్య, గణపతి, సోమయ్య, కోలే రాజు, బెడద తిరుపతి, చాపల శ్రీకాంత్, ఎలుముల దాము, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

కాగజ్‌నగర్, నవంబర్ 3, ప్రభాతవార్త :



సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కే. శివకుమార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. పట్టణంలోని కాపువాడ, తైబానగర్ బస్తీ, అశోక్ కాలనీ, ఇర్ఫాన్ నగర్, బాలాజీనగర్, ద్వారకానగర్, పోచంబస్తీ, విజయబస్తీ, సంజీవయ్య కాలనీ, సుభాష్ రోడ్ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి, పట్టణ ఉపాధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శులు చేరాల శ్రీనివాస్, కొండు తిరుపతి, నాయకులు వలపదాస్ రమేష్, అరుణ్ లోయా, చిప్ప శ్రీనివాస్, బాబురావు, ఆర్‌ఎమ్‌పి లక్ష్మణ్, దేబాటి శీను, కనకయ్య, నాగరాజు, కుమార్ గౌడ్, చింటూ, చిప్ప మోనిక, మమత, బన్నక్క తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, నవంబర్ 03, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్‌వాడకు చెందిన రౌతు మంగమ్మ, మంచిర్యాల పట్టణం హమాలీవాడకు చెందిన సూరం మల్లయ్య తమకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. దండేపల్లి మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కొల్లూరి సుగుణ తన ఇంటి స్థలంలో వేరొక వ్యక్తి చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసి అక్రమ నిర్మాణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం శ్రీశ్రీ నగర్‌కు చెందిన జాడి రాజమల్లు తాను మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్‌టిఐ చట్టం ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలంలోని శ్రీరాంనగర్ కు చెందిన ఎర్రం నర్సయ్య, సందవేని మల్లయ్య తమకు జీరో బిల్లు పథకం వర్తింపచేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి విజయ్ సాగర్ తమ నివాస ప్రాంతాలలో పందుల వలన ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన గోదారి లక్ష్మణ్ మండలంలోని నర్వ గ్రామ శివారులోని తమ భూములు రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరిట చూపుతుందని, సమగ్ర విచారణ జరిపి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

సారంగాపూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:

మండలంలోని మలక్‌చించొలి గ్రామంలో డిసిఎంఎస్ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ ఆదిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ గ్రేట్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, సాధారణ వరి రకానికి రూ. 2369, మద్దతు ధర ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నరేష్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- ఏంపిఓ అజీజ్‌ఖాన్**

సారంగాపూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:

మండలంలోని అడెల్లి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏంపిఓ అజీజ్ ఖాన్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం అడెల్లి పోచమ్మ పున ప్రతిష్టాపన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిఓ మాట్లాడుతూ ఈ నెల 7న పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి వేల మంది భక్తులకు దర్శించుకునేందుకు వస్తారని, ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. అనంతరం దగ్గరుండి ఆలయ పరిసరాలలో ఉన్న చెత్తాచెదారాన్ని మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ల ద్వారా తొలగించారు. ఆయన వెంట కౌట్ల(బి) పంచాయతీ కార్యదర్శి సుధాకర్, అడెల్లి పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.





## అడెల్లి పోచమ్మ ఆలయ నూతన ధర్మకర్తల ప్రమాణస్వీకారం

సారంగాపూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:

నిర్మల్ జిల్లాలోని ఆడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆలయానికి కొత్త ధర్మకర్తగా కొత్తపెల్లి అనసూయ రాజేశ్వరరావు. లోకేశ్వరంకు చెందిన నారాయణరెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ ఈవో భూమయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా, అనంతరం అనసూయ రాజేశ్వరరావు, నారాయణరెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్థానిక ప్రజలు, నాయకులు కొత్త ధర్మకర్తకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాదీ, నిర్మల్ మార్కెట్ చైర్మన్ భీమిరెడ్డి, ఏఎంసి చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భోల్లోజీ నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి నాయకులు విలాస్‌రావు, మాధవ్ రావు, నవీన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, టెంపుల్ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 6 నుంచి పత్తి కొనుగోలు ప్రారంభం

బోథ్, నవంబర్ 03, ప్రభాతవార్త:

మండలంలోని స్థానిక సాయి దత్త, రాఘవేంద్ర, స్వప్న జిన్నింగ్ మిల్లులను సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి జిన్నింగ్ మిల్లులలో సీసీఐ పత్తి కొనుగోల్లు ప్రారంభం కానున్నాయని రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాల ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరకు రైతులు తమ పంటలను విక్రయించాలని పేర్కొన్నారు.

# యువజన ఉత్సవాల పోటీల నిర్వహణ 6వ తేదీకి మార్పు

**- మంచిర్యాల జిల్లా యువజన, క్రీడాధికారి గుర్రాల హనుమంత రెడ్డి**

**నస్పూర్, నవంబర్ 03, ప్రభాతవవార్త**

జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాల పోటీ నిర్వహించు తేదీని 6కు మార్పు చేసినట్లు జిల్లా జిల్లా యువజన మరియు క్రీడాధికారి గుర్రాల హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఆరవ తేదీన ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 15 నుండి 29 సంవత్సరాల లోపు అభ్యర్థులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు 2026 జనవరి 10వ తేది నుండి 12వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. జానపద నృత్యం గ్రూప్, జానపద పాటలు గ్రూప్ విభాగంలో బృంద సభ్యుల సంఖ్య 10కి మించరాదని, నిర్దేశిత గరిష్ట కాలపరిమితి ఉంటుందని, భారత సంప్రదాయానికి అనుగుణంగా ప్రదర్శన ఉండాలని (సినిమా పాటలు అనుమతించబడవు), వాయిద్య పరికరాలు అభ్యర్థులే తెచ్చుకోవాలని, లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. కథా రచన ( హిందీ / ఇంగ్లీష్ / తెలుగు ) విభాగంలో ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలని, వ్యాస రచన 1000 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలని, ఏ కులాన్నిగాని, ఏ మతాన్ని గాని, జాతిని గాని, వర్గాన్ని గాని కించపరిచే విధంగా ఉండకూడదని, రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని, అనుచిత వాక్యాలు ఉండకూడదని తెలిపారు. పెయింటింగ్ ( నషా ముక్త యువ/ యూత్ ఫర్ హెల్తీ లైఫ్ స్టైల్) విభాగంలో ఒకొక్కరు ఒక పెయింటింగ్ మాత్రమే సమర్పించాలని ఎంట్రీ ఒరిజినల్ అయి ఉండాలని, పెయింటింగ్ ఎ3 సైజు, 90 నిమిషాలలో పూర్తి చేయాలని, ఏదైనా నిర్దిష్ట సంస్థకు, ఏదైనా బ్రాండ్ పేరు ప్రాతినిధ్యం వహించకూడదని, పెయింటింగ్ కు సంబందించిన శీర్షిక 20-30 పదాలు మించకూడదని, పెయింటింగ్ మెటీరియల్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఉపన్యాసం వకృత్వం ( హిందీ / ఇంగ్లీష్ ) విభాగంలో ఎమర్జెన్సీ పీరియడ్ అండ్ వయోలేషణ్ ఆఫ్ కాన్స్టిట్యూషన్ ఇన్ ఇండియా సేఫ్ గార్డెన డెమోక్రసీ అండ్ డెమొక్రటిక్ వాల్యూస్ అంశంపై హిందీ / ఇంగ్లిష్ లో 7 నిమిషాలు మించకుండా అనర్గళంగా మాట్లాడాలని తెలిపారు. కవిత్వం ( హిందీ / ఇంగ్లీష్ / తెలుగు ) విభాగంలో ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలని, వ్యాస రచన 500 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలని, ఏ కులాన్నిగాని, ఏ మతాన్నిగాని, జాతినిగాని, వర్గాన్నిగాని కించపరిచేవిధంగా ఉండకూడదని, రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని, అనుచిత వాక్యాలు ఉండకూడదని తెలిపారు. ఇన్నోవేషన్ ట్రాక్ విభాగంలో ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ అంశంపై నిర్వహించడం జరుగుతుందని, పర్యావరణం, వాతావరణ మార్పులు, ఆరోగ్య సంక్షోభాలు వంటి ఆధునిక సవాళ్లను పరిష్కరించడానికి తార్కిక ఆలోచన, సమస్య పరిష్కారం, ఆవిష్కరణలు ప్రదర్శించాలని తెలిపారు. ఆసక్తి గల వారు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్-28లో గల జిల్లా యువజన, క్రీడల కార్యాలయములో స్వయంగా / ఈ మెయిల్ dysomncl gmail.com కు / వాట్సప్ నెంబర్ 9963539234లో గాని పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.


హనుమంతరావు



## కె.కె.ఓసిపిలో ఉత్తమ పనితీరు చూపిన ఉద్యోగులకు బహుమతుల ప్రదానం

**మందమర్రి, నవంబర్ 03, ప్రభాతవార్త**

మందమర్రి కెకె ఓసిపి ఉద్యోగులందరిని ప్రాజెక్టు అభివృద్ధి కోసం అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడానికి ప్రోత్సహించేందుకు, కెకె ఓసిపిలో ఉత్తమ పనితీరు, అంకితభావం చూపిన ఉద్యోగులకు ఈ రోజు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకటవంశీధర్, మేనేజర్ కే. రామరాజు, సీఎంఓఏఐ మందమర్రి అధ్యక్షుడు ఎస్.రమేష్, ఏఐటియుసి ప్రతినిధి కంది శ్రీనివాస్ ఇతర అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు.

## నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**- మంచిర్యాల జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్**

**నస్పూర్, నవంబర్ 03, ప్రభాతవవార్త**



మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోటలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నేడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35 40 మిల్లీమీటర్ల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80 100 మిల్లీమీటర్ల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డుపై బురద తొలగింపు

**వేమనపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త**

వేమనపల్లి హైస్కూల్ రోడ్డుపై డ్రైనేజి వాటర్ రోడ్డుపైకి రావడంతో బురద ఏర్పడింది. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వాహనదారులకు కాలినడకన వెళ్లే వారికి ఇబ్బందిగా మారగా...ఇట్టి సమస్యపై స్పందించిన వేమనపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉప్పులపు సాయికృష్ణ గ్రామ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి, గ్రామ పంచాయతీ కార్మికుల సహాయం తీసుకొని, ట్రాక్టర్ ద్వారా దగ్గర ఉండి డ్రైనేజ్ శుభ్రపరిచి రోడ్ పక్కన నుండి డ్రైనేజి వాటర్ వెళ్లేలాగా కాలువ తవ్వించారు. విద్యార్థులకు,గ్రామ ప్రజలకు పెద్ద ఊరట కల్పించి, ప్రజల సమస్యలపై ఇంత వేగంగా స్పందించి పరిష్కారం చూపిన ఉప్పులపు సాయికృష్ణ కు ధన్యవాదాలు తెలిపారు. వీరితో కొండ రాజేష్, పర్శవెన రామ్, బీన్కరి రమేష్, తోకల తిరుపతి, లెగల అంజన్న ఉన్నారు.


ట్రాక్టర్‌తో బురదను తొలగిస్తున్న దృశ్యం

## ఉట్నూర్ ఐటీడీఏ ఇంచార్జి పిఓగా యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్, నవంబర్ 03, ప్రభాతవార్త:**



ఉట్నూర్ ఐటీడీఏ నూతన ఇంచార్జి పిఓగా యువరాజ్ మర్మాట్ ఐఏఎస్ నియామకం అయ్యారు. పిఓగా కొనసాగిన ఖుష్బూ గుప్త ప్రసూరి సెలవులు తీసుకోవడంతో ఉట్నూర్ ఆర్డిఓగా విధులు నిర్వహిస్తున్న యువరాజ్ మర్మాట్‌ని ఐటీడీఏ పిఓగా నియమిస్తు కలెక్టర్ రాజర్సి షా ఉత్తర్వులను సోమవారం జారిచేశారు.

## పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం

**ఆదిలాబాద్, నవంబర్ 03, ప్రభాతవార్త:**

దేశ ఐక్యత కోసం మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ నగేశ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనదని, ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాల వల్లే భారత దేశం ఏకతా బంధంతో కట్టుబడి నిలిచిందని పేర్కొన్నారు. వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 12న జిల్లా కేంద్రంలో రన్ ఫర్ యూనిట్టీ కార్యక్రమం, ఐక్యత ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి యువతలో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం, సేవలను తెలుసుకోవడం నేటి తరం బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎన్వైకే యూత్ అధికారి శైలి బెలాల్ పాల్గొన్నారు.






## పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం

**వేమనపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త**

మండలంలోని దస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి పాఠశాలలో సోమవారం విద్యార్థుల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పనులను ఏఈపీఆర్ ప్రదీప్, ఎంపీడీఓ కుమారస్వామి కొలతలు కొలిశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ సాయి కృష్ణ, ఈసీ మధుకర్, పంచాయతీ కార్యదర్శి రజిత, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మత్తడిపై వంతెన నిర్మించాలి

**జైపూర్, నవంబర్ 03, ప్రభాతవార్త**




పౌనూర్ గ్రామ పంచాయతీ గోదారిపల్లె నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే మార్గంలో ఉన్న చెరువు మత్తడిపై వెంటనే వంతెన నిర్మించాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ విద్యార్థులతో కలిసి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో వర్షం వచ్చినప్పుడల్లా మత్తడి నుండి వరద నీరు ఎక్కువ రావడంతో విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తడి ఉండటం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. మంత్రి వివేక్ స్పందించి వెంటనే చెరువు మత్తడి పై వంతెన ఏర్పాటు చేయాలని కోరారు.

# నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 3,ప్రభాతవార్త:**

జిల్లాలో 2.50 సెక్టర్ల కంటే ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కమార్, ఆసిఫాబాద్ రాజసవ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి పలు శాఖల అధికారులతో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నీటి సంరక్షణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2.50 హెక్టర్ల విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉన్న నీటి వనరులు దాదాపు 150 వరకు ఉన్నాయని, వాటిని సర్వే చేసి మ్యాప్ లు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ నీటి వనరులు నిండడానికి గల పరిసర ప్రాంతాలు, క్యాచ్ మెంట్ ఏరియాలను సర్వే చేయాలని తెలిపారు.



ఎక్కువగా నీటిపారుదల శాఖ పరిధిలో చెరువులు ఉన్నాయని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుణవంతు రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయులకు యు-డైస్ పై శిక్షణ

**కాగజ్‌నగర్,నవంబర్ 3,ప్రభాతవార్త :**

మండల విద్య వనరుల కేంద్రము కాగజ్‌నగర్‌లో సోమవారం మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో యుడైస్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, కిచెన్ గార్డెన్,పాఠశాల గ్రంథాలయంల వివరములు యుడైస్ నందు ఆన్లైన్లో సరియైన విధంగా నమోదు చేయాలని సూచించారు. ఇట్టి వివరాలను ఈనెల 10వ తారీకు లోపల నమోదు చేసి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, అనురాధ భాయి,పర్శ చంద్రశేఖర్,తాటి రవీందర్, వరలక్ష్మి ్మ, రిసోర్స్ పర్సన్ బాలకృష్ణ,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిసిఓ మహేష్,ఎంఐఎస్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేడు 24వ మహాపాదయాత్ర

### - ముస్తాబైన శ్రీసిద్ధి టోంకిని హనుమాన్ ఆలయం

**కాగజ్‌నగర్ రూరల్,నవంబర్ 3, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణం నుంచి సిర్పూర్(టి) మండలం టోంకిని సిద్ధిహనుమాన్ ఆలయం వరకు భక్తులు మంగళవారం 24వ మహాపాదయాత్ర చేపట్టనున్నారు. వేలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కార్తీకమాసం లో ఆలయంలో ప్రతీసంవత్స రం జాతరతో పాటు కాగజ్‌నగర్ నుంచి మహాపాదయాత్ర నిర్వహిస్తుంటారు. పాదయాత్రగా వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం,తీర్థప్రసాదాల పంపిణి చేసేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. సిర్పూర్ నియోజకవర్గం పలు ప్రాంతాల నుండి భక్తులు కాలినడకన టోంకిని మందిరానికి చేరుకుంటారు. కోరుకున్న మొక్క లు తీరుతాయని నమ్మకం ఉండడంతో పెద్ద సంఖ్యలో భక్తులు కాలినడకలో హనుమాన్ మందిరానికి చేరుకుంటారు. ఈ సారి పెద్ద సంఖ్యలో భక్తులువచ్చే అవకాశం ఉన్నట్లు ఆలయక మిటీ సభ్యులు అంచనా వేస్తున్నారు. కాలినడకన వచ్చే భక్తుల సౌకర్యార్థం పలువురు ప్రసాదాలు, పానీయాలు, పులిహార పంపిణి చేసేందుకు ఏర్పాటు చేశారు. సిద్ది హనుమాన్ మందిరాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. సిద్ది హనుమాన్ మందిరం కు పాదయాత్రకు వచ్చే భక్తులు పెనుగంగ నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. అనంతరం ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటారు. పెన్‌గంగా నదిలోకి వెళ్లే భక్తులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీతో పాటు పోలీసులు సూచిస్తున్నారు.మహా పాదయాత్రకు భక్తులు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ మహావీర్ లోయ కోరారు. సిద్ది హనుమాన్ మందిరంలో మహా పాదయాత్ర, జాతర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు.

## చేప విత్తనాల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలి

**ఆదిలాబాద్, నవంబర్ 03, ప్రభాతవార్త:**




జిల్లాల్లో చేప విత్తనాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో చేప విత్తనాల పంపిణీని నవంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, స్థానిక ప్రజాప్రతినిధులు, సీడ్ స్టాకింగ్ కమిటీతో కలిసి విత్తనాల పరిమాణం, నాణ్యతను పరిశీలించి పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలో చేప మార్కెట్లు, స్టాళ్ల ఏర్పాటుకు భూమి గుర్తింపు పనులు వేగవంతం చేయాలని, చేపల ఉత్పత్తి పెంపు కోసం ఉత్పత్తి కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చేపల పోషక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూడా అధికారులు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ పూర్తి చేయాలి

**ఆదిలాబాద్, నవంబర్ 03, ప్రభాతవార్త:**

రెండు పడక గదుల ఇళ్లను ఈ నెలాఖరుకల్లా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కెఆర్కే, మావలలోని రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మతుల పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కెఆర్కే కాలనీ, మావలలో నిర్మించిన 982 రెండు పడక గదుల ఇళ్లను నవంబర్ నెలాఖరుకల్లా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఇందుకోసం త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విద్యుత్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా 618 మంది లబ్ధిదారులను గుర్తించామని, వార్డ్ ఆఫీసర్లు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హులు, అనర్హులను తేల్చి జాబితాలను సిద్ధం చేయాలనీ ఆదేశించారు. ఎల్1, ఎల్2, ఎల్3 కేటగిరీల వారీగా జాబితాలలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ఈ చౌహాన్, ఆర్అండ్‌బీ శాఖ ఈఈ నర్సయ్య, జిల్లా హౌసింగ్ నోడల్ అధికారి షకీర్, మున్సిపల్ కమిషనర్ రాజు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అడెల్లి పోచమ్మ నూతన విగ్రహాల ఊరేగింపు

**సారంగాపూర్,నవంబర్ 03, ప్రభాతవార్త**



నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం అడెల్లి గ్రామంలో శ్రీ మహా పోచమ్మ అమ్మవారి విగ్రహాల పునః ప్రతిష్టాపన వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం భజన బృందాల గానాలు, మంగళ వాయిద్యాల నాదం మధ్య అమ్మవారి విగ్రహాన్ని అడెల్లి గ్రామం నుండి ఆలయం వరకు ఊరేగించారు. చూట్టు ప్రక్కల గ్రామాల నుండి మహిళలు పెద్దసంఖ్య లో మంగళహారతులతో పాల్గొన్నారు, భక్తుల నినాదాలతో ఊరంతా ఆధ్యాత్మిక వాతావారాణం నెలకొంది. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, స్థాపిత దేవతల పూజలు, మహాగణపతి హోమం, జలాధివాసం వంటి పవిత్ర కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్యదర్శనంతో ఆనందంలో తేలిపోయారు. ఆలయ పరిసరాలు భక్తి గీతాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొన్నది.



## భక్తిశ్రద్ధలతో ముఖద్వారా ప్రతి

**ఆసిఫాబాద్,నవంబర్ 3, ప్రభాతవార్త:**

ఆసిఫాబాద్ పట్టణంలోని ఉత్తర వాహిని నది తీరంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ ప్రధాన గర్భగుడి యొక్క ప్రధాన ముఖ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం గర్భగుడి యొక్క ప్రధాన ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన దర్వాజకు పండితుడు పూర్ణచందర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు అనుమండ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అల్లే శ్రీకాంత్, కోమటిపల్లి లింగయ్య ,గుండా శంకర్ ,మోహన్ ,అజయ్, రమేష్, రవి ,సురేష్ ,ప్రకాష్,పుష్పలత,సుజాత,పుష్ప ,రేవతి ,జయ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## షాపులు కోల్పోయిన వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది

### - కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య స్పష్టీకరణ

**బెల్లంపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలో రోజురోజుకు జనాభా పెరగడంతో పాటు వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతున్నందున ప్రజల సౌకర్యార్థమే పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య చెప్పారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టినట్లు సోమవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు నాటి పాలకులు బెల్లంపల్లి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల బాగోవులు పట్టణ అభివృద్ధిని పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ వారి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల శంకర్, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు భూపెల్లి రాజేశ్వర్, కంకటి శ్రీనివాస్, మిన్సిపల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్, బండి రాము, అల్లం కిషన్, పోచంపల్లి హరీష్, డీపీ సుందర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు